# ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే జర్నలిస్టులపై కేసులా..



- నకిలీ మద్యం మాఫియాను బయట పెట్టినందుకే సాక్షిపై కక్ష సాధింపు
- కూటమి ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించడం సిగ్గుచేటు
- అన్యాయాలను ప్రశ్నించడమే సాక్షి చేసిన తప్పా?
- ప్రభుత్వాల ఫోకస్ పత్రికలపై కాకుండా అభివృద్ధిపై ఉండాలి
- మీడియా స్వేచ్ఛను హరించేందుకు ఆరాటపడుతున్న ఏపి కూటమి ప్రభుత్వం
- ముక్తకంఠంతో ఖండించిన ప్రజాసంఘాల నాయకులు
- నల్ల బ్యాడ్జీలు ధరించి జోగిపేట జర్నలిస్టుల నిరసన ర్యాలీ




శనివారం 18 అక్టోబర్ 2025 పేజీలు : 10

# ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే మా లక్ష్యం



జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ జి.భవానీ చంద్ర ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విరమణ పొందిన ఉద్యోగుల సంఘం, సంగారెడ్డి ప్రాంగణంలో చట్టలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా బి.సౌజన్య మాట్లాడుతూ ు "ప్రతి వృద్ధ పౌరుడు తన హక్కులను తెలుసుకుని, అవసరమైన సందర్భాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందడం ద్వారా న్యాయ పరిరక్షణ పొందవచ్చు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

- పి. ప్రావిణ్య జిల్లా కలెక్టర్.
- తాడ్దాన్ పల్లి, సుల్తాన్పూర్ పాఠశాల ఆకస్మిక సందర్శన
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి.
- తాడ్దాన్ పల్లి,లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పరిశీలన.



# అధిక దిగుబడినిచ్చే జెనోమిక్స్ వంగడాలపై అవగాహన సదసు

-రైతు ఈశ్వర్ పంట పొలంలో హైబ్రిడ్ వరి రకం 205 పై అవగాహన
-దోమపోటును సమర్థవంతంగా ఎదుర్కొనే పంట రకం
-ఎకరాకు 40 నుండి 45 క్వింటాళ్ల దిగుబడి
-రైతులతో ముఖాముఖిలో వివరించిన కంపెనీ ప్రతినిధి మహేందర్

**అందోలు, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** అధిక దిగుబడి నిచ్చే జెనోమిక్స్ వంగడాలపై అందోల్ మండలం కన్సాన్ పల్లి లో శు క్రవారం అవగాహన సదస్సు జరిగింది. గ్రామంలోని రైతు మొరబోయిన ఈశ్వర్ పంట పొలంలో వేసిన హైబ్రిడ్ వరి పంట రకం జెనోమిక్స్ 205 కోతకు వచ్చిన సందర్భంగా జెనోమిక్స్ వంగడాలపై జెనోమిక్స్ అగ్రిజెనెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో గ్రామంలోని రైతులతో నిర్వహించిన అవగాహనా సదస్సులో జెనోమిక్స్ 205 పంట రకంపై కంపెనీ ప్రతినిధి మహేందర్ రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా జెనోమిక్స్ 205 రకం 130 నుంచి 135 రోజుల కాలంలో రైతుల చేతికి పంట వస్తుందని అన్నారు. ఒక గొలుసులో 320 నుంచి 410 గింజల వరకు కలిగి ఉండడం వలన మంచి దిగుబడి వస్తుందని, ఒక ఎకరానికి ఖరీఫ్ సీజన్లో 35 నుంచి 40 క్వింటల్ల దిగుబడి, రబి సీజన్లో 40 నుంచి 45 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. ఈ జెనోమిక్స్ వరి రకం దోమ పోటును సమర్థవంతంగా తట్టుకుంటుందన్నారు. వరి తక్కువ హైట్ పెరగడం వల్ల కిందపడే అవకాశమే లేదని, విపత్తుల సందర్భంగా రైతు నష్టపోయే సందర్భాలు తక్కువ అని తెలిపారు. జెనోమిక్స్ అగ్రిజెనెటిక్స్ కంపెనీ కి చెందిన మరో వంగడం మొక్కజొన్న పంట



దిగుబడి కంకుల సైజు, గింజ నాణ్యత, ధాన్యం బరువు వంటి అంశాలను రైతులకు ప్రదర్శనాత్మకంగా వివరించారు. తమ కంపెనీకి చెందిన ఇలాంటి నాణ్యమైన విత్తనాలు వేసుకొని రైతులు మంచి లాభాలని పొందాలని ఆశిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు రైతులకు సూచించారు. పంట దిగుబడి, గింజల నాణ్యత వంటి అంశాల తో సంతృప్తి చెందిన రైతులు తమ పంట పొలాలలో కూడా ఈ జెనోమిక్స్ వంగడాలను విత్తుకొని మంచి లాభాలు ఆర్జిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ జెనోమిక్స్ వంగడాల పై జరిగిన అవగాహనా సదస్సులో కంపెనీ ప్రతినిధులు మహేందర్ రైతు ఈశ్వరయ్య దంపతులకు గ్రామ రైతుల సమక్షంలో శాలువతో సత్కరించారు. సదస్సులో జైరాంలు, సంగమేశ్వర్, వినోద్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, కృష్ణ, చంద్రయ్య, యాదయ్య, నాగేష్, దత్తయ్య, మహేష్, రాములు, గోపాల్, నవీన్, ప్రభు, బాలకృష్ణ, కిష్టయ్య, ప్రకాశం, దత్తు, సంతోష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి అసంతృప్తి

**నల్గొండ :** పార్టీ కోసం ఆస్తులు అమ్ముకున్నా, ప్రయోజనం దక్కలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి దక్కకపోవడంతో కాంగ్రెస్ అధిష్టానంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీని కాపాడేందుకు ఆస్తులు అమ్ముకున్నాను కానీ పార్టీ తనను మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన నలుగురికి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవులు ఇచ్చారు, కానీ తనకు మాత్రం మంత్రి పదవి ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. తనతో పాటు బీజేపీ నుండి వచ్చిన వివేక్ వెంకటస్వామిని కూడా మంత్రి పదవి వరించింది, వివేక్ కుమారుడు గడ్డం వంశీకి పెద్దపల్లి ఎంపీ టికెట్ ఇచ్చారు కానీ పార్టీ కోసం ఎంతో చేసిన తనను పక్కన పెట్టారని ఆరోపించారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని ఎంతో కష్టపడ్డాను. అయినా కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చి మోసం చేశారు. ఎంపీ ఎన్నికల సమయంలోనూ భువనగిరి స్థానాన్ని గెలిపిస్తే మంత్రి పదవి అని మరోసారి హామీ ఇచ్చారు. నాకు మంత్రి రాకుండా కొందరు నేతలు అడ్డుకుంటున్నారు. అధిష్ఠానం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రయోజనాలు దక్కాలని' మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.ప్రతి రాష్ట్రంలో వైన్స్ షాపు నిర్వాహణ కుగానూ ఎక్సైజ్ శాఖ నిబంధనలు పాటించాలి. అయితే మునుగోడు నియోజకవర్గంలో తాను చెప్పే విషయాలు పాటించాలంటూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సొంత నిబంధనలు ఖరారు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో సంచలనంగా మారడం తెలిసిందే. నియోజకవర్గంలోని మునుగోడు, గట్టుప్పల్, నాంపల్లి, చండూరు, మర్రిగూడ, నాంపల్లి, చౌటుప్పల్, సంస్థన్ నారాయణపురం మండలాలలో వైన్ షాప్స్ టెండర్స్ వేసే ఆశావహులు టెండర్లు వేయడానికి కొన్ని కండీషన్లు పెట్టారు. ముఖ్యంగా మండలానికి చెందినవారే మాత్రమే టెండర్లు వేయాలని, ఇతర మండలానికి చెందిన వారు టెండర్లు వేయవద్దని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో వైన్ షాపులకు టెండర్లు వేసే వారు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 గంటల వరకే మద్యం విక్రయించాలి. వైన్ షాపులు ఊరి బయట ఉండాలి. వైన్స్ షాపుల్లో సిట్టింగ్ నడపకూడదు. బెల్ట్ షాపులకు వైన్స్ షాపులు మద్యం అమ్మకూడదు. అసలు టెండర్లు వేసే సమయంలో ఎలాంటి సిండికేట్ ఉండొద్దు అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కండీషన్లు పెట్టారు. ప్రజలను ఆరోగ్యవంతులుగా చేయ దం, జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు బెల్ట్ షాపుల నిర్మూలన, మహిళా సాధి కారతే తన లక్ష్యమని ఉద్దేశాన్ని స్పష్టం చేశారు.

## మెట్రో టేకోవర్ సాధ్యాసాధ్యాలపై చర్చ

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ వేగవంతం చేయడంతో పాటు ఎల్ అండ్ టీ నుంచి మెట్రో టేకోవర్ సాధ్యాసాధ్యాలు, ఖర్చు వివరాలపై తెలంగాణ కేబినెట్ గురువారం చర్చించింది. స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల అర్హతలపై సైతం మంత్రి మండలి ఫోకస్ చేసింది. రైతులనుంచి మొత్తం ధాన్యం సేకరించాలని నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 78 యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల కాంప్లెక్సులను నిర్మించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రతీ కాంప్లెక్స్ నిర్మాణం కోసం రూ.200 కోట్లు ఖర్చు చేయనుంది, దీంతో మొత్తం రూ.15,600 కోట్లు ఖర్చు చేయడానికి ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఆర్థిక శాఖ అనుమతులు ఇచ్చేందుకు అంగీకరించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ద్వారా, సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయానికి విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యంగ్ ఇండియా గురుకుల స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణాల ఫైల్ పంపించారు. ఈ నిర్మాణ ప్రతిపాదనల్ని తెలంగాణ మంత్రిమండలి గురువారం ఆమోదించింది.2025-26 ఏడాదికి వెయ్యి పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించేందుకు తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. గత సంవత్సరంలో 250 పాఠశాలల్లో ఈ తరగతులు ప్రారంభించగా, ఈ ఏడాది మరో 210 పాఠశాలల్లో విస్తరించాయి. మొత్తం పాఠశాలల సంఖ్య 460కి చేరుకుంది. అదనంగా పీఎంశ్రీ పథకంలో 112 పాఠశాలలు ఉన్నాయి. ఈ పూర్వ ప్రాథమిక పాఠశాలలు తల్లిదండ్రుల నుంచి మంచి స్పందనను పొందుతూ, ఎర్లీ చైల్డ్‌హుడ్ విద్యకు పునాదులు వేయడంతో సహాయపడుతున్నాయి.ఈ పాఠశాలలతో పూర్వ ప్రాథమిక మరియు ప్రాథమిక తరగతుల్లో విద్యార్థుల హాజరు పెరిగింది. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం స్థానిక సంస్థల పరిధిలో 1,000 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక సెక్షన్లు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఒక్కో పాఠశాలకు సమగ్రశిక్ష ద్వారా మానవ వనరుల కోసం రూ.2 లక్షలు, పిల్లలకు అవసరమైన పరికరాల కొనుగోలుకు మరొక రూ.1 లక్ష కేటాయించేందుకు మంత్రిమండలి అనుమతించింది. ఈ మొత్తం ఖర్చు రూ.32 కోట్లు అవుతుందని ప్రభుత్వం గుర్తించింది.రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న ఎర్త్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణకు దివంగత మాజీ ప్రధాని డాక్టర్. మన్మోహన్‌సింగ్ పేరును పెట్టాలని మంత్రిమండలి నిర్ణయించింది. ఈ మేరకు "డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఎర్త్‌సైన్సెస్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణ" అనే పేరుతో బిల్లును ఆమోదించింది. ఈ నిర్ణయాలు రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధికి కొత్త దిశలో దోహదపడనున్నాయి.

## ఖో ఖో లో జిల్లా ప్రథమ స్థానం

అభినందించిన ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం



**కొడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్17(** ఎస్ జీ ఎఫ్ )మెదక్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాలుర ఖో ఖో పోటీలు జిల్లా కేంద్రం లో శుక్రవారం వెస్లీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో అండర్ 14 , అండర్ 17 విభాగంలో జిల్లాస్థాయి పోటీలో కొడిపల్లి మండలం మహాత్మ జ్యోతిరావుపూలే తునికి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించారు. విద్యార్థుల విజయం పట్ల విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ టి.హరిబాబు పీడీ అంజలి పీఈటీ కార్తీక్ ,శేకర్ , పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు .

## రాష్ట్ర బంద్ ను విజయవంతం చేద్దాం

-పార్టీలకతీతంగా బంద్ పాటించి బీసీల ఐక్యత చాటుదాం
-బీసీ సంఘాల నాయకులు పి. నారాయణ, డి.బి.నాగభూషణం

**అందోలు, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** తెలంగాణ బీసీ సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు శనివారం తెలంగాణ బంద్ ను పాటించాలని అభివృద్ధిలో వెనకబడిన బీసీ సమాజానికి 42 శాతం రిజర్వేషన్ల సాధించుటకు కోసం జరుగుతున్న ఈ పోరాటంలో పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొనాలని బీసీ సంఘాల నాయకులు పి.నారాయణ, నాగభూషణం లు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగ, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలను దృష్టిలో ఉంచుకొని జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ఎన్నో ఏళ్లుగా రాజ్యాధికారానికి బీసీలు దూరంగా ఉన్నారు. బీసీల న్యాయబద్ధ పోరాటానికి అన్ని వర్గాలు సహకరించాలని, బిసిలకు జనాభా ప్రాతిపదికన దక్కవలసిన హక్కు కై జరుగుతున్న బంద్ లో అందరూ పాల్గొనాలని, పట్టణంలోని వాణిజ్య వ్యాపార సముదాయాలు, విద్యా సంస్థల యాజమానులు బంద్ కు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. బంద్ సందర్భంగా బిసి కుల సంఘాల నాయకులు, సోదరులంతా శనివారం ఉదయం 9 గంటలకు జోగిపేట బసవేశ్వర చౌరస్తా వద్దకు వచ్చి తమ మద్దతు తెలపాలన్నారు.

## యువకుడ్ని కాపాడాలని ఓవైసీ వినతి

**హైదరాబాద్ :** తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ అహ్మద్ అనే యువకుడు రష్యాలో చిక్కుకున్నాడు. నిర్మాణ సంస్థలో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి రష్యాకు పంపిన అహ్మద్‌ను ఉక్రెయిన్‌తో పోరాడేందుకు ఒత్తిడి తెస్తున్నారు. రాజ్‌భవన్‌కు ఎదురుగా నివసించే మహ్మద్‌ను ముంబైకి చెందిన 'ట్రస్ట్ కన్సల్టెన్సీ' యజమాని ఆదిల్ రష్యాలో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. అతడి మాటలు నమ్మిన అహ్మద్ రష్యాకు వెళ్లాడు. ఏప్రిల్ 25, 2025న రష్యాకు చేరుకున్న తర్వాత అతనికి నెల రోజుల పాటు ఎటువంటి పని ఇప్పించలేదు. ఆ తర్వాత, అతన్ని, మరో 30 మందిని బలవంతంగా ఒక మారుమూల ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ వారికి ఆయుధాలు వాడకంపై శిక్షణ ఇచ్చారు. ఈ బృందంలో మరో 6 మంది భారతీయులు కూడా ఉన్నారని

# నేటి బిసి బంద్ ను కొండాపూర్ మండలంలో విజయవంతం చేయాలి.

బహుజన సేన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దప్పు రాజు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హైకోర్టు స్టే విధించడంపై శనివారం తెలంగాణ రాష్ట్ర బంద్ కు బీసీ సంఘాల జేఏసీ పిలుపునివ్వడంతో కొండాపూర్ మండలంలో బీసీ బందును విజయవంతం చేయాలని బహుజనసేన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దప్పు రాజు అన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ శివారులో ఈనెల 18న తలపెట్టిన.బీసీ బంద్ విజయవంతం పై ఏర్పాటు చేసిన సమావేశంలో బహుజనసేన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దప్పు రాజు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం సరికాదన్నారు. బీసీ తెలంగాణ బంద్ తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కను విప్పు కలిగేలా కొండాపూర్ మండలం లో బీసీ సంఘాలు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



కొండాపూర్ మండలం మల్కాపూర్ లోని కొండాపూర్ లోని ప్రైవేట్ పాఠశాల లు వ్యాపార సముదాయాలు సహకరించి బంద్ లో పాల్గొనాలని దప్పు రాజు కోరారు . ఈ కార్యక్రమంలో వడ్ల కాశిరామ్, కుమ్మరి దశరథ్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి దీవెనతో ఖేడ్ ప్రాంతం సిరి సంపదతో వెలగాలి

**పి మహిపాల్ రెడ్డి నారాయణఖేడ్ అక్టోబర్ 17** సంగారెడ్డి జిల్లా మనూర్ మండల్ బోరంచ గ్రామంలో వెలిసిన నల్ల పోచమ్మ తల్లికి పీఎస్ఆర్ యువసేన అధ్యక్షులు పోతుల మహిపాల్ రెడ్డి శుక్రవారం దర్శించుకొని అమ్మ ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పోతుల సంగారెడ్డి కుమారుడు పోతుల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.... నారాయణఖేడ్ ప్రాంతంలో ని ప్రజలు సిరి సంపదలతో, సుఖ శాంతులతో బోరంచ నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని, ఉంటాయని అమ్మను వేడుకున్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలోని బోరంచ గ్రామం నల్ల పోచమ్మ తల్లి టెంపుల్ ఉండడం ఈ ప్రాంతానికి గర్వకారణం అన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రజల,భక్తుల కోరిన కోరికలు నెరవేర్చడంలో నల్ల పోచమ్మ తల్లి ముందుంటుందని ధీమా వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి టూరిస్ట్ ప్రాంతంగా మంజూరు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ఎంపీ ఎమ్మెల్యే బోరంచ



నల్ల పోచమ్మ ఆలయాన్ని నారాయణఖేడ్ ప్రాంతానికి తల తీర్చిదిద్దుతారని, నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి ప్రజల మన్ననాలు పొందుతారని ఆశ భావం వ్యక్తం చేశారు.ల

# పరిశుభ్రత వెల్లివిరిసేలా “స్వచ్ఛత పక్వాడ”



విద్యార్థులకు సమాజం పట్ల బాధ్యత, స్వచ్ఛతపై అవగాహన



**విద్యార్థులచే 'స్వచ్ఛత' ప్రతిజ్ఞ వెల్దుర్తి ప్రజాజ్యోతి అక్టోబర్ 17** స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో మొదటి రోజు పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో విద్యార్థుల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి 31 అక్టోబర్ 2025 వరకు 15 రోజులు పాటు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామని, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన పెంచడమే స్వచ్ఛత పక్షోత్సవాల లక్ష్యమని, చెత్త రహిత భారతదేశం పట్ల విద్యార్థులకు, సమాజానికి అవగాహన కల్పించటం మరియు ప్రచారం చేయడమని, స్వచ్ఛత పక్షోత్సవాల నినాదం – క్లీన్ ఇండియా బ్యూటిఫుల్ ఇండియా అన్నారు. ఈరోజు నుండి 15 రోజులపాటు ప్రతిరోజు విద్యాశాఖ ఇచ్చిన ఆదేశానుసారము కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఖాదిర్ పాషా, చార్లెస్, నర్సింహారెడ్డి, వెంకట్ రెడ్డి, రాము, జయసుధ, శైలజ, పద్మజ, రాధిక, సునీత, తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరణ చేసి నిరసన తెలిపినన్యాయవాదులు

**నారాయణఖేడ్ అక్టోబర్ 17 ప్రజాజ్యోతి సంగారెడ్డి జిల్లాలోని**



నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ లో విధులునిర్వహిస్తున్న అడ్వకేట్ డి. చంద్ర శేఖర్ రావు ని బెదిరించిన వ్యక్తి పైచట్టపరమైన చర్యలు తిసుకోవాలని డిమాండ్ చేస్తూ నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలోశుక్రవారం విధులు బహిష్కరణ చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. బోజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. నర్సింహా రావు పటేల్ సీనియర్ అడ్వకేట్స్ మారుతీ రెడ్డి, లక్ష్మన్ రావు, సాయిలు సుధాకర్, జీవన్ కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 17** : చిన్నారులు వ్యాధుల బారిన పడకుండా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే బాధ్యత డిడబ్ల్యు ఓ సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని మినీ సమావేశ మందిరంలో డిడబ్ల్యు ఓ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డ ఆరోగ్యం పై తల్లి, బిడ్డలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. ఇళ్లలో సహజసిద్ధంగా లభించే మునగ, కరివేపాకు వంటి ఆకు కూరలను ఆహారంలో చేర్చుకోవాలని, ఇవి శరీరానికి పుష్టి, శక్తిని అందిస్తాయని చెప్పారు. తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి అత్యంత శ్రేయస్కరమని, ఆహార అలవాట్లపై మహిళల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు తగిన ఆహారం, పోషకాహారం గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి, వారిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పిల్లల ఎత్తు, బరువును ఎప్పటికప్పుడు పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి డబ్ల్యు అధికారి హేమా భార్గవి, సిడిపిఒలు, అధికారులు పాల్గొన్నారు.

# పశువైద్యశాలకు రిఫ్రిజరేటర్, కుర్చీల బహూకరణ.



మాజీ సర్పంచ్ గౌరిరెడ్డి శ్రీధర్రెడ్డి,మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** పశువులకు గాలికుంట టీకాలు వేయించి వశువులకు అంటువ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆత్మకమిటీ చైర్మెన్ వై.ప్రభు అన్నారు. శుక్రవారం కొండావూర్ పశు వైద్య కేంద్రానికి తొగర్పల్లి మాజి సర్పంచ్ గౌరిరెడ్డి మౌనిక శ్రీధర్రెడ్డి



రిఫ్రిజరేటర్ను బహుమతిగా అందజేశారు. అలాగే కొండాపూర్ ఎంపిటిసి నరసింహారెడ్డి కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆత్మకమిటీ చైర్మెన్ వై.ప్రభు మాట్లాడుతూ పశు వైద్యశాలకు తమ వంతుగా సహాయం చేసి అండగా నిలవడం చాలా బాగుందన్నారు. పశువులకు అంటువ్యాధులు రాకుండా వశు యజమానులు టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఆఫీసర్ వెంకటరమణరెడ్డి, మారెపల్లి వెటర్నరీ ఆఫీసర్ నత్తయ్య సిబ్బంది మహేష్ గౌడ్, భాస్కర్, రాములు తదితరులున్నారు.

# ఎఫ్ఎల్ఎన్ అమలులో ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలదే కీలక పాత్ర

కలెక్టర్

ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలి

గుణాత్మక విద్య బోధించి ప్రాథమిక స్థాయి

నుండే సామర్థ్యాలు పెంపు దిశగా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి) 17 అక్టోబర్ :** హవేలీ ఘన్పూర్ మండలం డైట్ కళాశాలలో ప్రభుత్వ పాఠశాలలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) అమలులో ఆయా మండలాల ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ అమలులో భాగంగా ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు కనీస సామర్థ్యాలు పెంచి గుణాత్మక విద్యా బోధన ద్వారా భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ముందుకు పోతుందని ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల సామర్థ్యాలు పెంపు దిశగా ఉపాధ్యాయు లు కృషి చేయాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, విరిగా



నిర్దేశించిన లక్ష్యాల మేరకు క్షేత్రస్థాయిలో పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పై ప్రత్యేక దృష్టి సారించాలని, పటిష్టంగా అమలు చేసి విద్యార్థులందరు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులందరూ 100 ఉత్తీర్ణత విధంగా కృషిచేయాలని, ఎంఈఓ లు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు పాఠశాలలను సందర్శించినప్పుడు ఒక పాఠశాలలో సుమారు 35 నిమిషాల సమయం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, అసిస్టెంట్ మోనిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి,, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న డిపో మేనేజర్ డి మల్లేశం గారికి సన్మానం

కొత్త డిపో మేనేజర్ గా వీవీఎస్ సుబ్రహ్మణ్యం

**కల్హే ర్. 17. అక్టోబర్ ట(ప్రజా జ్యోతి** ఈ సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో గల ఆర్ టి సి డిపోకు చెందిన మల్లేశం బదిలీపై వెళ్తున్న సందర్భంగా సిబ్బంది స్థానికులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీర్ శ్రీనివాసరావు అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నందులాల్. డిపో ఉద్యోగులు అందరూ పాల్గొని డిపో మేనేజర్ మలేషియన్ గారికి ఘనంగా సన్మానించి పూలమాలలు గిఫ్టులతో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ జరిగిన విధంగా మన డిపో మేనేజర్ గారికి ఘనంగా సన్మానించడం జరిగినది డిపో మేనేజర్ మల్లేశం వరంగల్ ఏటీఎం గా త్వరలో ఛార్జ్ తీసుకోబోతున్నారు ఇంత ఘనంగా ఎక్కడ కూడా జరగలేదు అనుకుంటా పత్రిక విలేకరులు మీడియా మిత్రులు కూడా ఘనంగా సన్మానించారు అందరికీ




పేరుపేరునా నా మీద అభిమానంతో వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదములు అలాగే వట్టిపల్లి పీఠాధిపతి ముకుందరావు అప్పా పలు గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు పాల్గొని మల్లేశం గారికి పూలతో స్వాగతం పలికారు ఇక్కడ మూడు సంవత్సరాలు పని చేసినందుకు ఇబ్బందులు కలిగించలేదు పేరుపేరునా అందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు

## కులాలన్నీ ఏకం కావాలి

**బీసీ సంఘాల ఐక్యతారాగం**

**రేపు బంద్ కు సహకరించాలని వినతి**

**మాజీ మున్సిపల్ చైర్మన్ కొండన్ సురేందర్ గౌడ్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 17 :** మెదక్ లో బీసీ ఉద్యమం రాజుకుంది. రాష్ట్ర వ్యాప్త ఉద్యమంలో భాగంగా శనివారం నాడు బంద్ నిర్వహించాలని బీసీ సంఘాల నేతలు నిర్ణయించారు. బంద్ కు అన్నీ వర్గాలు సహకరించాలని పిలుపునిచ్చారు. మెదక్ పట్టణంలోని టీఎన్ జీఓల భవనంలో బీసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ ల అంశంపై చర్చించారు. రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి స్థానికంగా ఎప్పటికప్పుడు మద్దతు పలకాలని నిర్ణయించారు. బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చి చట్టబద్దమైన రక్షణలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లకు లేని ఇబ్బందులు బీసీలకు ఎందుకు అని ప్రశ్నించారు. సామాజికంగా వెనుకబడ్డ బీసీ వర్గాల ప్రయోజనాల కోసం అన్నీ కులాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కొండన్ సురేందర్ గౌడ్, చింతల నర్సింలు, శంకర్ గౌడ్, మామిళ్ల అంజనేయులు, రామస్వామి, క్రిష్ణ, మంగ మోహన్ గౌడ్, మహ్మద్ హఫీజ్, గౌస్ ఖురేషి, మానవ హక్కుల వేదిక నేత షెక్ అహ్మద్ పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**కొల్చారం (ప్రజాజ్యోతి )**అక్టోబర్ 17 : భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించా రు.శుక్రవారం కోల్చారం మండల కేంద్రంలోనీ తహసీల్దార్ కార్యాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేశారు.భూ భారతి పెండింగ్ దరఖాస్తులను, భూ రికార్డులను, హాజరు పుస్తకాల్ని పరిశీలించారు.వివిధ భూ సమస్యలతో తహసీల్దార్ కార్యాలానికి వచ్చిన భూ బాధితులతో మాట్లాడారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించా లన్నారు.భూ సమస్యలతో వచ్చిన ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారాన్ని సూచించాలన్నారు. భూ సమస్యల వల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, ఆర్ ఐ ప్రభాకర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిజిక్స్ శ్రీకాంత్ సార్ మాకొద్దు





**అంటూ విద్యార్థులు స్కూల్ ముందు ధర్నా,**
**తోటి విద్యార్థులతో కొట్టిస్తున్న వైనం**
**డీఈవో హెచ్చరించిన మారని సారు**
**వెంటనే బదిలీ చేయాలని ప్రిన్సిపాల్ కు**
**వినతిపత్రం అందించిన గ్రామస్తులు**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్17** విద్యార్థుల పట్ల అమర్యాద గా నడుచుకుంటున్న ఉపాధ్యాయుడు శ్రీకాంత్ మా పాఠశాల వద్దంటూ విద్యార్థులు ఎదురు తిరిగారు. తల్లిదండ్రులతో కలిసి పాఠశాల ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు ఉపాధ్యాయిని వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కన్నారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న ఫిజిక్స్ టీచర్ శ్రీకాంత్ మాకొద్దంటూ శుక్రవారం పాఠశాల ముందు విద్యార్థులు ధర్నా చేపట్టారు. ప్లకార్డులు చేతబట్టి పాఠశాల గేటు ముందు బైఠాయించి ఉపాధ్యాయునికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ..ఈ తల తిక్కల సారు మాకొద్దు అంటూ విద్యార్థులు హాసనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఫిజిక్స్ ఉపాధ్యాయుడు శ్రీకాంత్ ప్రవర్తన బాగాలేదని విద్యార్థులతో సైకోల వ్యవహరిస్తారని అన్నారు. తరగతిలో విద్యార్థులను మరొక విద్యార్థితో కొట్టిస్తారని దీంతో గురువారం సంతోష్ అనే విద్యార్థికి కళ్ళ భాగంలో వాచిపోయిందని అన్నారు. గతంలో జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేస్తే పాఠశాలను సందర్శించి ప్రవర్తన మార్చుకోవాలని సూచించినప్పటికీ టీచర్ మాత్రం మరలేదని అన్నారు. పాఠాలు సరిగా బోధించాడని మండిపడ్డారు వెంటనే ఇలాంటి సారును మా పాఠశాల నుండి పంపించాలని వేడుకున్నారు. ఇదే విషయమై ప్రధానోపాధ్యాయులు శేషాద్రి కుమార్ తనకు నచ్చిన విధంగా వ్యవహరిస్తాడని అన్నారు. పలుమార్లు ప్రవర్తన మార్చుకోవాలని సూచించినప్పటికీ ఎలాంటి మార్పు లేదని ప్రిన్సిపాల్ తెలిపారు ధర్నా వద్దకు మాజీ సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డి చేరుకొని జిల్లా విద్యాధికారితో ఫోన్లో మాట్లాడి వెంటనే పాఠశాల నుండి శ్రీకాంత్ టీచర్ ను బదిలీ చేయాలని వినతిపత్రం గ్రామస్తులు తో కలిసి ప్రిన్సిపాల్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**పి. ప్రావిణ్య జిల్లా కలెక్టర్.**
**తాడ్దాన్ పల్లి, సుల్తాన్పూర్ పాఠశాల ఆకస్మిక సందర్శన**
**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి.**
**తాడ్దాన్ పల్లి,లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పరిశీలన.**



**సంగారెడ్డి , అక్టోబర్ 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ప్రభుత్వం రూపొందించిన మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం చౌటకూర్ మండలం తాడ్దాన్ పల్లి, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం ను సుల్తానూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి చదువు, ప్రతిభా స్థాయిని తెలుసుకున్నారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. రోజూ విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా అని, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పోషకాహార సమస్యల పరిష్కారం కోసం నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. సుల్తాన్పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు . పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా అని, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం చౌటకూర్ మండలం తాడ్దాన్ పల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులకు ఇసుక కొరత రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం స్థాయిని బట్టి వెంట వెంటనే బిల్లులు చెల్లిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లు ఏఏదశలో ఉన్నాయనిఅధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో స్లాబ్ దశ వరకు పూర్తి అయినా ఇంటిని పరిశీలించారు . ఈ సందర్భంగా అధికారులకు, లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా చూడాలని, ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పాండు ,అధికారులు ,ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు .

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని షీటీం ఏఎస్ఐ తులసి రామ్,



ఉమేన్ కానిస్టేబుల్ చాంగు బాయి నారాయణఖేడ్ అక్టోబర్ 17 ప్రజాజ్యోతి సంగారెడ్డి ఎస్పీ పంకజ్ పరితోష్ ఆదేశానుసారం నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్ ఐ లు శ్రీశైలం, మొగులయ్య ఆధ్వర్యంలో శుక్రవారం కేకేజీవీబీ లో షీటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.విద్యార్థులకు ఫోక్సో చట్టం మీద సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించారు. ఎవరైనా వేధిస్తే పోలీసులకు సంప్రదించాలని చెప్పారు. షీ టీం విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, డయల్ 100 లను వినియోగించుకోవాలని తెలియజేశారు.

## బందును విజయవంతం చేయండి

**గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు**
**చంద్రం కృష్ణ గౌడ్**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 17** 42 శాతం రిజర్వేషన్ అమలు బీసీ సంఘాల బందుకు గౌడ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌడ కులస్తులు భారీ సంఖ్యలో హాజరై బందును విజయవంతం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ తెలిపారు శుక్రవారం విలేకరులతో కృష్ణ గౌడ్ మాట్లాడుతూ 42 రిజర్వేషన్ అమలు కోసం శనివారం నిర్వహిస్తున్న బందుకు గౌడ సంఘం తరపున పూర్తి మద్దతును ఇస్తున్నామని అలాగే గీతా కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై బందులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు 42 శాతం రిజర్వేషన్ బీసీల హక్కు అని 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు బంధు ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ బీసీ సంఘాల గొంతుకను బలంగా వినిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అజ్ఞానాన్ని తొలగించేదే విద్య



**ఆర్ పి వినయ్ కుమార్ నారాయణఖేడ్ అక్టోబర్ 17 ప్రజాజ్యోతి** అజ్ఞానాన్ని తొలగించేది విద్యా అని, జ్ఞానాన్ని వెలికితీయడంలో సైన్స్ ప్రయోగాలు దోహద పడతాయనిఆర్ పి వినయ్ కుమార్, శ్రీనివాస్, రాజేష్ అన్నారు. శుక్రవారం మనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొబైల్ సైన్స్ ల్యాబ్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. సైన్స్ పట్ల విద్యార్థులకు కల్పించడమే ఉద్దేశం అన్నారు. విద్యార్థులు అన్ని రంగాలపై అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు సైన్స్ ప్రయోగాలను ఇమ్మిడిచుకోవాలని చెప్పారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విశ్లేషణాత్మకంగా చదివితేనే ఉన్నత శిఖరాలు చేరవచ్చు







పి. ప్రావీణ్య, జిల్లా కలెక్టర్

సివిల్ సర్వీసుల లక్ష్యంతో కృషి చేయాలని విద్యార్థులకు సూచనలు

**సంగారెడ్డి , సంగారెడ్డి, అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :–విద్యార్థులు విశ్లేషణాత్మకంగా, ఆలోచనాత్మకంగా చదువుకుంటేనే ఉన్నతమైన లక్ష్యాలను సాధించగలరని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం సుల్తాన్పూర్‌లోని జేఎన్టీయూ కళాశాలలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సివిల్ సర్వీస్ అనేది కేవలం పరీక్ష మాత్రమే కాదు, అది దేశ సేవకు దారి తీసే అవకాశమూ. అందుకే విద్యార్థులు ఈ పరీక్షలకు సన్నద్ధం కావడంలో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన వంటి అంశాలను అలవాటు చేసుకోవాలి అని సూచించారు.విద్యార్థులకు యూపీఎస్సీ, సివిల్ సర్వీసుల పరీక్షా విధానం, పేపర్ నమూనా, సబ్జెక్టుల ఎంపిక, సమాధానాల రాయడం వంటి అంశాలపై విపులంగా వివరించారు. సాధారణ అవగాహనతో పాటు సమకాలీన అంశాలపై అవగాహన పెంపు అవసరమని చెప్పారు. విశ్లేషణాత్మక ఆలోచనతో చదివే విద్యార్థి ఎప్పుడూ ప్రశ్నించేవాడిగా, కొత్త దారులు అన్వేషించేవాడిగా ఉండాలి అని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పరీక్షల కోసం కాకుండా ప్రతి సబ్జెక్టును లోతుగా, విశ్లేషణాత్మకంగా అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. లక్ష్య నిర్దేశం ఉన్నవారికి కష్టపడి చదవడమే విజయానికి మూలాధారం. మీరు ఏ రంగంలో ఉన్నా, సరైన ప్రణాళికతో, నిరంతర కృషితో ముందుకు సాగితే సివిల్ సర్వీసులు వంటి అత్యున్నత ఉద్యోగాలను సాధించడం సాధ్యమే అని అన్నారు . ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సహజంగా ఉండే విశ్లేషణాత్మకతను మరింత మెరుగుపరచుకుంటే, వారు యూపీఎస్సీ, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల్లో కూడా రాణించగలరని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు తమ మేధస్సును సృజనాత్మక దిశలో వినియోగించుకుంటే అనేక అవకాశాలు ఎదురవుతాయని వివరించారు. తన ప్రసంగంలో ఆమె గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న తేడాలు విద్యార్థుల లక్ష్యసాధనకు అడ్డంకిగా భావించవద్దని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ఈ కాలంలో ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు ఉన్నాయి. పట్టుదలతో, క్రమశిక్షణతో కృషి చేస్తే గ్రామీణ విద్యార్థులు కూడా ఉన్నతస్థాయికి చేరవచ్చు అని ఆమె ప్రోత్సహించారు. కరీర్ గైడెన్స్ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సివిల్ సర్వీసులు, యూపీఎస్సీ, గ్రూప్ పరీక్షల గురించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సవివరంగా సమాధానాలు ఇచ్చారు. ఈ ఆర్ డి ఓ పాండు , జేఎన్టీయూ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే మా లక్ష్యం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య

**సంగారెడ్డి , సంగారెడ్డి , అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :– జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ జి.భవానీ చంద్ర ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విరమణ పొందిన ఉద్యోగుల సంఘం, సంగారెడ్డి ప్రాంగణంలో చట్టలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా బి.సౌజన్య మాట్లాడుతూ ు “ప్రతి వృద్ధ పౌరుడు తన హక్కులను తెలుసుకుని, అవసరమైన సందర్భాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందడం ద్వారా న్యాయ పరిరక్షణ పొందవచ్చు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే మా లక్ష్యం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సేవనివృత్తులైన ఉద్యోగులకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మార్గదర్శకాల ప్రకారం అందించబడుతున్న ఉచిత న్యాయ సహాయ సేవలు, మధ్యవర్తిత్వం, లోకాధాలత్‌ల ద్వారా వివాద పరిష్కారం, పింఛన్, సేవా ప్రయోజనాలు, మహిళా మరియు వృద్ధుల హక్కులు, ఆస్తి వివాదాలు, మరియు వినియోగదారుల రక్షణ చట్టాలు వంటి అంశాలపై వివరించబడింది.ప్రత్యేకంగా , 2016 గురించి పాల్గొన్నవారికి అవగాహన కల్పించారు. ఈ పథకం ప్రకారం: వృద్ధులు తమ పిల్లలు లేదా వారసులు ద్వారా నిర్లక్ష్యం, వేధింపులు లేదా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు 2007 క్రింద న్యాయ పరిరక్షణ పొందవచ్చని, వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం, మధ్యవర్తిత్వం, మరియు లోకాధాలత్ ద్వారా త్వరిత పరిష్కారం అందిస్తామని, వృద్ధుల హక్కులు, వారసత్వ సమస్యలు, ఆస్తి మోసాలు, ఆరోగ్య మరియు పింఛన్ సమస్యల పరిష్కారం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు, సభ్యులు, న్యాయ సేవా సిబ్బంది పాల్గొన్నారు.






## బిసి బంద్‌కు ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ సంపూర్ణ మద్దతు



**నారాయణఖేడ్ అక్టోబర్ 17 ప్రజాజ్యోతి** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, బిసి సంఘాలు 2025 అక్టోబర్ 18న (శనివారం) తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ బంద్‌కు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి సంఘీభావం వ్యక్తం చేస్తుందని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున బంద్‌లో పాల్గొని దీన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నియో ప్రగతి ఉన్నత పాఠశాలలో దీప ఉత్సవ కార్యక్రమం విద్యార్థిని విద్యార్థుల తో కలిసి నిర్వహణ.

కుమ్మరి ప్రకాష్ ప్రిన్సిపాల్.



**.కల్వ్ ర్. 17. అక్టోబర్ట ప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని నియో ప్రగతి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో దీపావళి పండగ సందర్భంగా దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది అలాగే దీపావళి పండగ యొక్క విశిష్టత గురించి ప్రిన్సిపల్ కమ్మరి ప్రకాష్ వివరణ ఇవ్వడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో పోషకులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ కమ్మరి వెంకటరత్నం మరియు ప్రిన్సిపల్ కమ్మరి ప్రకాష్ పాల్గొనడం జరిగింది

## సాక్షి ఎడిటర్ పై కక్షపూరిత వేధింపులు ఆపాలి

టేక్మాల్ లో తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించిన విలేకర్లు



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై సాక్షి విలేకర్ల పై కక్షపూరిత వేధింపులను ఆపాలని కోరుతూ శుక్రవారం టేక్మాల్ జర్నలిస్టులు తాహసిల్దార్ తులసీరామ్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సాక్షి ఎడిటర్ పై పోలీసులు ముప్పెట దాడి చేయడం సరికాదన్నారు. లిక్కర్ మాఫియాలను బయట పెట్టినందుకు సాక్షి కార్యాలయంలో సోదాలు చేయడం విలేకరులను వేధించడం పద్ధతి కాదన్నారు. పత్రిక స్వేచ్ఛను హరిస్తే సహించేది లేదన్నారు. కక్ష పూరిత వేధింపులు ఆపకుంటే దశలవారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. పత్రిక స్వేచ్ఛను భంగపరచరాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యదర్శి వేరువేరు ప్రకటనలో ఖండించారు. వినతి పత్రం అందించిన వారిలో జర్నలిస్టులు బాగయ్య ,ధనుంజయ, బీరప్ప నర్సింలు,రమేష్ ,రాజేష్, మహేందర్ రెడ్డి ,రాజు, బిక్షపతి ,వెంకట్ ,అశోక్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని పెట్రోల్? బంకులలో మౌలిక వసతులు కల్పించాలి

**వినియోగదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు**

**పెట్రోల్? బంకులు తనిఖీ చేసిన జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం**



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 17 :** మెదక్? జిల్లా వ్యాప్తంగా అన్ని పెట్రోల్? బంకుల్లో వినియోగదారుల సౌకర్యార్థం అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఈ విషయంలో ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని పెట్రోల్? బంకుల్లో వసతులు తదితర వివరాలపై ఆయన శుక్రవారం మెదక్? పట్టణంలోని రాందాస్? చౌరస్తాలో ఉన్న యజ్ఞయ్య భారత్? పెట్రోలియం బంకును అదనపు పౌరసరఫరాల అధికారి నిసార్?, అధికారి నాగరాజుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్? బంకులో ఉన్న స్టాకు, పెట్రోల్?, డీజిల్? వివరాలను పరిశీలించారు. అలాగే పెట్రోల్? బంకులో యూపీఐ సేవలు అందుబాటులో లేకపోవడంతో వెంటనే వినియోగదారుల సౌకర్యార్థం యూపీఐ, స్వైప్? సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అక్కడ ఉన్న మేనేజర్?, సిబ్బందిని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలోని అన్ని పెట్రోల్? బంకులలో మూత్రశాలలు, తాగునీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం సూచించారు. ఈ విషయంలో అన్ని పెట్రోల్ బంకులను తనిఖీ చేయనున్నట్లు ఏమైనా ఇబ్బందులు ఉంటే జరిమానాలు విధించడంతో పాటు సీజ్? చేస్తామని ఈ విషయంలో పెట్రోల్? బంకుల యాజమాన్యాలు వెంటనే అన్ని బంకులలో మౌలిక వసతులు కల్పించాలని నిత్యానందం తెలిపారు. వినియోగదారుల నుంచి పెట్రోల్?, డీజిల్? విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటించడంతో పాటు వారితో మర్యాదగా ప్రవర్తించాల్సిందిగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్? అధికారి నిసార్?, అధికారి నాగరాజు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే జర్నలిస్టులపై కేసులా..





**- నకిలీ మద్యం మాఫియాను బయట పెట్టినందుకే సాక్షిపై కక్ష సాధింపు**

**- కూటమి ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించడం సిగ్గుచేటు**

**- అన్యాయాలను ప్రశ్నించడమే సాక్షి చేసిన తప్పా?**

**- ప్రభుత్వాల ఫోకస్ పత్రికలపై కాకుండా అభివృద్ధిపై ఉండాలి**

**- మీడియా స్వేచ్ఛను హరించేందుకు ఆరాటపడుతున్న ఏపి కూటమి ప్రభుత్వం**

**- ముక్తకంఠంతో ఖండించిన ప్రజాసంఘాల నాయకులు**

**- నల్ల బ్యాడ్జీలు ధరించి జోగిపేట జర్నలిస్టుల నిరసన ర్యాలీ**

**అందోలు, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నందుకు కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతూ జర్నలిస్టులపై కేసులు పెట్టడం సిగ్గుచేటని, మీడియా స్వేచ్ఛను హరించేందుకు కూటమి ప్రభుత్వం ఆరాటపడుతుందని, ఈ చర్య ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని జర్నలిస్టు సంఘాలు నాయకులు ఎ.రాంబాబు, హెచ్.ప్రదీప్‌గౌడ్ లు అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం 'సాక్షి' ఎడిటర్ ధనుంజయరెడ్డి ని నోటీసుల పేరుతో వేదించడాన్ని ఖండిస్తూ శుక్రవారం జోగిపేటలో జర్నలిస్టులు ర్యాలీ తీశారు. జోగిపేట జర్నలిస్టుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సిపిఐ, మాల మహనాడు నాయకులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ర్యాలీగా వెళ్లి తహసీల్దారు మధుకర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు, సమాజంలోని తప్పొప్పులను వెలికితీసే హక్కు మీడియాకు ఉందని వారి హక్కులను, స్వేచ్ఛను హరించేలా ఏపి కూటమి ప్రభుత్వం వ్యవహరిండం సరికాదని అన్నారు. మీడియా సంస్థలపై కేసులు పెట్టడం గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేదన్నారు. నకిలీ మద్యం మాఫియా ఆగడాలను బయటపెడుతున్నందుకే కక్షసాధింపుగా సాక్షి కార్యాలయానికి వెళ్లి పోలీసులు హల్‌చల్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించాలని పదేపదే చెప్పే ఏపి డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన 'సాక్షి' పై కక్షపూరిత వైఖరితో వ్యవహరించడం పట్ల వారి వైఖరి చెప్పాలన్నారు. మీడియా పట్ల ప్రభుత్వాలకు గౌరవం ఉండాలన్నారు. మీడియా సంస్థలను, ప్రతినిధులను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వాలు ఎక్కువ రోజులు మనుగడ సాగించలేవన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని కూటమి సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ వేదింపులకు గురి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. పత్రికలో ఏదైనా వార్త వస్తే దానిపై అభ్యంతరాలుంటే వివరణ కోరడం లేదా రిజాయిండార్ ఇవ్వడం ఆనవాయితీ కాగా.. అందుకు భిన్నంగా ఏకంగా పోలీసులను అడ్డుపెట్టుకొని నాలుగు రోజుల వ్యవధిలోనే మూడు మార్లు 'సాక్షి' కార్యాలయానికి వెళ్లి ఎడిటర్ ను వేదించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా మీడియా స్వేచ్ఛను హరిస్తూ పోలీస్ కేసులు పెడితే సహించేది లేదన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు మద్దతుగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు మల్లేశం, విద్యాసాగర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు వాదరి వారధిగా మీడియా వ్యవహరిస్తుందని, ప్రజా సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికై ప్రభుత్వంపై మీడియా ఒత్తిడి తీసుకువస్తుందని, సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే మీడియాపై, జర్నలిస్టులపై కేసులు పెట్టి వేధించడం సరికాదన్నారు. తాము ప్రభుత్వ ఈ చర్యను ముక్తకంఠంతో ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు గాజుల పవన్, శ్రీను, అశోక్, శ్రీశైలం, సంతోష్, రాజు, రాజేష్, కుమార్, ఉమాశంకర్, సందీప్, ఫయాక్, రాజు, నర్సింలు, సుమన్, అనిల్‌చారి, నాగేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్త బీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ బంద్ ను విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**




**సంగారెడ్డి, అక్టోబర్ 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=** బీసీ వర్గాల హక్కుల సాధన కోసం ఈనెల 18వ తేదీన చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు పార్టీ మద్దతు ప్రకటించింది. జిల్లా ప్రజలు బంద్ ను విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్రవ్యాప్త బంద్ ఒక శాంతియుత నిరసన రూపమని,బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బీసీల శ్రేయస్సు కోసం పోరాటం కొనసాగుతుందని, సమాజ అభివృద్ధి కోసం ఇది ఒక ఆవశ్యక దశ అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు.ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, సంఘాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని బీసీ సమాజ ఐక్యతను చాటాలని ఆయన అభిప్రాయపడ్డారు...బీసీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ మద్దతు కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

గుర్తు తెలియని మృత దేహం లభ్యం

## తూప్రాన్ సిఐ రంగాకృష్ణ



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 17** గుర్తు తెలియని మృత దేహం లభ్యమైన సంఘటన తుప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సిఐ రంగా కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం..తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్దుర్తి వెళ్లే దారిలో జెండాపల్లి వాగు సమీపంలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం నీటిలో తేలుతూ కనిపించింది. తూప్రాన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు చామన ఛాయ రంగులో ఉండి, తెలుపు రంగు చొక్కా, బనియన్, గోధుమ రంగు ప్యాంట్, ధరించి వున్నాడు. కుడిచేతికి నలుపు దారము కలదు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తించిన ఎడల తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి సమాచారం అందించాలని తూప్రాన్ పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు 8712657928,8712657929 ఈ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

# దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాల ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పనిసరి

ఫైర్ సేఫ్టీ నిభందనలు పాటిస్తూ, జనావాసలకు దూరంగా షాప్ లను ఏర్పాటు చేసుకోవాలి

జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి , అక్టోబర్ 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాల ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పనిసరి తీసుకోవాలని, అలాగే ఫైర్ సేఫ్టీ నిభందనలు పాటిస్తూ, జనావాసలకు దూరంగా షాప్ లను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ అన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలికంగా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసే వ్యాపారులు తప్పనిసరిగా సంబంధిత సబ్-డివిజన్ పోలీసు అధికారుల నుండి అనుమతి తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. దుకాణాదారులు ఎవరైనా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్ట్ 1884 ప్రకారం చర్యలు తీసుకొంటామని వెల్లడించారు. టపాకాయల దుకాణాదారులు పాటించవలసిన నియమ, నిబంధనలు: ౖ టపాకాయల దుకాణాలు జనావాసాలకు దూరంగా, ఖాళీ ప్రదేశాలలో ఏర్పాటు చేసుకోవాలి. ౖఖాళీ ప్రదేశానికి సంబంధించిన స్థల యజమాని నుండి ఎన్.ఓ.సి సర్టిఫికేట్ పొంది ఉండాలి. ౖ షాపుకు-షాపుకు మధ్య వ్యత్యాసం 3 మీటర్లు మరియు రెసిడెన్షియల్/గృహనిర్మాణలకు 50 మీటర్ల దూరంలో ఉండాలి. ౖ జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదు. ౖటపాకాయల దుకాణాలలో ఫైర్ ఆక్సిడెంట్ కు సంబంధించి తక్షణం స్పందించే విధంగా ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉండేలా తగు తీసుకోవాలి. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు.

# చేప పిల్లలు విడుదలకు చర్యలు చేపట్టాలి



జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి , అక్టోబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుతో పాటు మత్స్యకారుల ఆర్థిక స్థితి మెరుగుపరచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని నీటిమనరులైన చెరువులో కుంటలు ప్రాజెక్టులలో చేప పిల్లలు విడుదలకు చేయాల్సిన ఏర్పాట్లపై సన్నాహక సమావేశం అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) చంద్ర శేఖర్ , మత్స్యశాఖ అధికారి మధుసూదన్, నీటి పారుదలశాఖ అధికారి జనార్దన్ ,డి పి ఓ సాయిబాబా లతో కలిసి నిర్వహించారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ … చేప పిల్లల విడుదల ద్వారా మత్స్యకారుల కు ఆర్థికంగా ప్రయోజనం కలగడంతో పాటు వారి జీవన వారి జీవన విధానం బలోపేతం అవుతుందని తెలిపారు . జిల్లాలో మొత్తం 1025 సీజనల్ చెరువులు, అలాగే 79 దీర్ఘకాలంగా నీరు నిల్వ ఉండే చెరువులు ఉన్నాయని, వీటిలో . సింగూరు ప్రాజెక్టు, సదాశివపేట మండలం, తంగడపల్లి నీలగిరి ప్రాజెక్టులు, నారాయణఖేడ్ డివిజన్ , పరిధిలోని సిర్గాపూర్ మండలం లోని నల్లవాగు ప్రాజెక్టు, లలో చేప పిల్లల విడుదలకు అనుకూలమైన నీటి వనరులు పుష్కలంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. చేప పిల్లల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. మత్స్యశాఖ అధికారులు క్వాలిటీ చెక్ ప్రక్రియను ఖచ్చితంగా పాటించాలని, నాణ్యమైన చేప పిల్లలే చెరువుల్లో విడుదల చేయాలన్నారు. ఎంపీడీవోలు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, ప్రతి పంచాయతీ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించి ఈ కార్యక్రమం విజయవంతం కోసం కృషి చేయాలన్నారు. పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ మత్స్యశాఖల అధికారులు బాధ్యతగా సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మత్స్యశాఖ అధికారులకు సమన్వయం, రికార్డు నిర్వహణ, చెరువుల ఎంపిక, నీటి స్థాయిల పరిశీలన, విత్తనాల నాణ్యత వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. అధికారులు సమగ్ర ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు . చేప పిల్లల విడుదల కార్యక్రమం, పారదర్శకంగా ఉండేలా మత్స్యకారుల సంఘాల సమక్షంలోనే చేప పిల్లలు నీటి వనరులలో విడుదల చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజా ప్రతినిధులను తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె ప్రయాణం నరకప్రాయం

- చెరువును తలపిస్తున్న బొమ్మారెడ్డి గూడెం రోడ్డు
- మోకాలు లోతు గుంతలతో అధ్వాన్నంగా మారిన రోడ్డు
- ఏడు తాండాలకు గల కనెక్టివిటీ రోడ్డుపై ప్రజల అవస్థలు
- రోడ్డు బాగు చేయండంటూ తాండా వాసుల ఆవేదన
- ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించడం ప్రభుత్వ బాధ్యత
- గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్



**అందోలు, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** పల్లె ప్రయాణానికి సుస్తీ చేసింది. ముందుకు సాగనంటోంది. పల్లె రోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా సాగుతోంది. మోకాలు లోతు గుంతలతో చెరువులను తలపిస్తూ ప్రయాణ యోగ్యత కోల్పోయి ప్రజల అవస్థలకు మార్గంగా మారింది. చౌటకూర్ మండలం నుండి పోసానిపల్లి మీదుగా బొమ్మారెడ్డిగూడెం లక్ష్మీసాగర్, హన్మ్యా నాయక్, కొండారెడ్డి పల్లి, పోతి రెడ్డి పల్లి, సంగ్య నాయక్ తాండా, విట్టల్ నాయక్ తాండా, లాల్సింగ్ నాయక్ తాండాల మీదుగా ముదిమాణిక్యం పుల్కల్ మండలానికి కనెక్టివిటీ గా ఉన్న బీటీ రోడ్డు రహదారి కొంచెం వర్షం పడితే చాలు అద్వానంగా తయారవుతుంది. గత కొన్ని నెలలుగా వాహనదారులు, స్థానికులు ప్రయాణంలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పరిస్థితి అద్వానంగా మారి గుంతలు పడి, పాడైపోయి ఉండటం చేత ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. రెండు మండలాలకు కనెక్టివిటీగా ఉన్న ఈ మార్గంలో ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు, కార్లు, ట్రాక్టర్ లు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రైవేటు ఉద్యోగాల రీత్యా కొంతమంది సమీపంలోని జోగిపేట, సంగారెడ్డి పట్టణాలకు వెళ్లి రాత్రి పూట కూడా ప్రయాణం సాగిస్తుంటారు. తరచూ ఈ మార్గంలో ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ పరిసర గ్రామాల ప్రయాణికులతో కలిసి రోడ్డుపై పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరించడం సబబు కాదన్నారు. తండాలను గ్రామాలను రెండు మండలాలను కలుపుతూ ఉన్న కనెక్టివిటీ రోడ్డు బాగు చేయించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండలానికి మా గ్రామాలతో అనుసంధానిస్తున్న రోడ్డుపై గుంతలు ఏర్పడి కొద్దిపాటి వర్షం పడినా నీళ్లు నిలిచి, చెరువుల మారుతున్నాయన్నారు. వాహనదారులు ఈ మార్గంలో ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భయం భయంగా ప్రయాణం సాగించాల్సి వస్తుందని వాపోయారు. పంచాయతీరాజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు రోడ్డు పరిస్థితిని, ప్రజలు ప్రయాణంలో ఎదుర్కొంటున్న అవస్థలను స్థానిక మంత్రివర్యుల వారి దృష్టికి తీసుకెళ్లి బిటీ రోడ్డును మంజూరు చేసేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రవీందర్ నాయక్, మోహన్, సంగ్య, మొత్య, సంతోష్, సురేష్, శివ, శంకర్, మహాదేవ్, నరేందర్, శివప్ప, నర్సింగ్ రావ్ తదితరులు వున్నారు.